


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం, 17 జూన్ 2025

8 పేజీలు


నేడు,రేపు కొల్లేరులో పర్యటించనున్న

## 'సుప్రీం'సాధికారిత కమిటీ

– ఏర్పాట్లు పరిశీలించిన
కలెక్టర్ వెట్రిసెల్వి,ఎమ్మెల్యేలు డా.'కామినేని','పత్సమట్ల'





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కొల్లేరులో వాస్తవ పరిస్థితులు పరిశీలించేందు ఈనెల 17,18తేదీల్లో జిల్లాలో సుప్రీం కోర్ట్ నియమించినసాధికారిత కమిటీ పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం సాధికారిత కమిటీ పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా నిడమర్రు మండలం తోకలపల్లి, మండవల్లి మండలం మణుగునూరు, పూలపర్రు,కైకలూరు మండలం ఆటపాక, ఆలపాడు, కొల్లేటికోట ప్రాంతాలలో కలెక్టర్ వెట్రిసెల్వి పర్యటించారు. వీరితో పాటు కైకలూరు శాసన సభ్యులు డా.కామినేని శ్రీనివాసరావు, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు,పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కొల్లేరుకు సంబంధించి సుప్రీం సాధికారిత కమిటీ ఈనెల 17,18 తేదీల్లో కొల్లేరులోని కొన్ని ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేయనున్నట్లు తెలిపారు. మానవీయత కోణంలో కొల్లేరులో ఎన్ని నివాసిత ప్రాంతాలుఉన్నాయి,జిరాయితీ భూములు, డి.ఫారం పట్టా భూములు ఏమున్నాయి, 2006 సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఎలా అమలు చేశారనే సంబంధిత 4అంశాలను కమిటీ పరిశీలించనున్నదన్నారు. దీనికి సంబంధించి

- తరువాయి 2లో..

## శోభాయమానంగా సాగిన యోగాసనాలు

పాల్గొన్న జిల్లా కలెక్టర్ నాగరాణి, విప్ నాయకర్,
పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు





మొగల్తూరు,మేజర్‌న్యూస్ : పశ్చిమ సాగర తీరంలో సాయం సంధ్య వేళ పచ్చని కొబ్బరి చెట్లు కనువిందు చేస్తుంటే, పడి లేచే కెరటాల మాదిరిగా యోగాభ్యసనాలు శోభాయ మానంగా సాగాయి.యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా పర్యాటక ప్రాంతంలో యోగా పేరిట పశ్చిమగోదావరి జిల్లా పేరుపాలెం/కేపీ పాలెం బీచ్ లో నిర్వహించిన యోగాసనాలతో సందడి నెలకొంది.పకృతి ప్రసాదించిన సంగీతంలా సముద్రపు హోరు లయబద్ధంగా వినిపిస్తుంటే యోగా అభ్యాసకులలో నూతన ఉత్సాహం ఉరకలు వేసింది.అందరికీ ఆరోగ్యం యోగాతో సాధ్యం అని కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా ఎస్పీ అస్మి,ప్రభుత్వ విప్‌బొమ్మిడి నాయకర్ పేర్కొన్నారు.యోగా మన దైనందిన జీవితంలో ఒక భాగంగా మారితే సంపూర్ణ ఆరోగ్యం మన సొంతం అవుతుందని, ప్రతి ఆసనం ఆరోగ్యప్రదాయిని అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా జిల్లా పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమం పేరిట సోమవారం మొగల్తూరు మండలం పేరుపాలెం/కేపీ పాలెం సముద్ర తీరాన సాయంకాల సంధ్యా సమయంలో జిల్లా రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన

- తరువాయి 2లో..

## కూటమి ప్రభుత్వంలో వైద్యానికి సాయం

- 92 మందికి రూ.68 లక్షల సీఎంఆర్ఎఫ్
చెక్కులు అందించిన మంత్రి 'నిమ్మల'





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేద మధ్య తరగతి వర్గాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పెద్ద ఎత్తున సాయం అందిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.పాలకొల్లులో ఆయన

- తరువాయి 2లో..

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యే భవిష్యత్‌కి బలం

– కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ





**ఉండి,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతోందని,దేశంలోని అత్యుత్తమ సర్వీసుల్లో ఉన్నఉద్యోగుల్లో చాలా మంది ఇలాంటి పాఠశాలల నుండి వచ్చినవారే అని కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఉండి మండలం కోలమూరు గ్రామంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలను కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సోమ వారం సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయని దుర్గ అధ్యక్షతన జరిగిన సభలోముఖ్యఅతిథిగాపాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వ సమయంలో తీసుకొచ్చిన జీవో ప్రభావంతోకోలమూరు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 90 నుండి 10కి తగ్గిపోవడం దురదృష్టకరమనివ్యాఖ్యానించారు. ఈ పాఠశాల పూర్వవైభవాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు,

- తరువాయి 2లో..

## 'తల్లికి వందనం'తో ప్రతి ఇంట్లో ఆనందం

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకం
వర్తింపచేసిన ప్రభుత్వం

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు చేయడం ద్వారా ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లివిరుస్తున్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చి సరిగ్గా పూర్తయిన శుభ తరుణంలో రాష్ట్రంలోని విద్యార్థుల తల్లులు అందరికీ తమ ప్రభుత్వం కానుక అందిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా 'సూపర్ 6'లో ఒకటైన 'తల్లికి వందనం' పథకం అమలు అమలు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడాన్ని ఎంపీ స్వాగతించారు. 'తల్లికి వందనం' పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ప్రభుత్వం రూ.8,700కోట్లు విడుదల చేసిందని ఎంపీ తెలిపారు.పాఠశాలలు తెరిచేలోగా పథకం అమలు చేస్తామని ఇచ్చిన మాట యువనేత, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారని ఎంపీ స్పష్టం చేశారు. లబ్ధిపొందే

- తరువాయి 2లో..

# శోభాయమానంగా సాగిన యోగాసనాలు

మొదటిపేజి తరువాయి

యోగఅభ్యసన కార్యక్రమంలో పట్టణ ప్రజలు, విద్యార్థి, విద్యార్థులు, అన్ని శాఖల అధికారులతో ఇంటర్నేషనల్ యోగ టీచర్ టి.శిరీష, యోగా మాస్టర్ ట్రైనర్లు యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో యోగాసనాలపై అవగాహన, శిక్షణ ఇవ్వడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, నరసాపురం ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి హాజరై యోగాసనాలు వేసి అందరిలో స్ఫూర్తిని నింపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. దేశ ప్రధాని పిలుపు మేరకు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనలతో యోగాసనాలను ఉత్సాహంగా నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శరీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. ప్రతి ఆసనం ఆరోగ్యప్రదాయని అని, బిపి షుగర్, కిడ్నీ, కీళ్ల వాపులు వంటి అనేక వ్యాధులకు ఆసనాల ద్వారా స్వస్తి పలకవచ్చు అన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లాలోని 4,835 ప్రాంతాలలో గత 20 రోజులుగా యోగ అభ్యసన కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతిఒక్కరూయోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. మానసిక సమతుల్యత లేని సమాజాన్ని యోగా సరి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఉద్యోగాలు, పనులలో ఒత్తిడికి గురవుతూ ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మానసిక ఒత్తిడి నుంచి ప్రజలను యోగా విముక్తి కల్పిస్తుందన్నారు. నాణ్యమైన జీవితం యోగాతోనే సాధ్యమన్నారు. నాచురోపతి యోగా జీవితంలో ఒక భాగం కావాలన్నారు.ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నరసాపురం పేరుపాలెం బీచ్ లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు. నెలరోజుల పాటు యోగేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించుకోవడానికి ప్రధానమంత్రి పిలుపుమేరకు, మన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆలోచనలతో రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గత నెల 27వ తేదీన వశిష్ట గోదావరి వలందల రేవు నందు ఎంతో గొప్పగా యోగ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. సుదీర్ఘ తీర ప్రాంతంలో నేడు యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుని అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని యోగాకు కేటాయించాలని కోరారు. నేడు గడుపుతున్న యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరికి యోగా ఎంతో అవసరం అని తెలిపారు. యోగ ఈ నెల రోజులే కాకుండా నిరంతరాయంగా సాధన చేసి ఆరోగ్యానికి పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పి వి.భీమారావు, ఆర్డిఓ దాసిరాజు, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, ఆయుష్ జిల్లా అధికారి డాక్టర్ ఏ హరి శ్రీనివాస్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీరామ్, మాస్టర్ ట్రైనర్లు పి రోహిణి, యు. వెంకట రామరాజు, అనంతలక్ష్మి, స్థానిక నాయకులు పోత్తూరు రామరాజు, పేరుపాలెం, కేపీ పాలెం సర్పంచులు తిరుమాని విజయలక్ష్మి, అందే వెంకటలక్ష్మి, తహసిల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వర్ణాంధ్ర, వై ఎస్ కాలేజ్, సూర్య కాలేజీల విద్యార్థులు, గౌతమి, వివేక పాఠశాలల విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికలు తప్పనిసరిగా

# గుర్తింపు కార్డు కలిగిఉండాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి.





ఏలూరు,మేజర్‌న్యూస్ : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ సోమవారం స్థానిక శనివారపు పేటలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం ప్రతి బాల బాలికలు గుర్తింపు కార్డు కలిగి ఉండాలని, అటువంటి గుర్తింపు కార్డు లేని బాలబాలికలను గుర్తించే పనిలో భాగంగా ఈ ప్రభుత్వ వసతి గృహాన్ని సందర్శించడం జరిగిందని, ఈ వసతి గృహంలో గుర్తింపు కార్డు లేని బాలలను గుర్తించి, వారి వివరాలను సేకరించి సంబంధిత అధికారుల ద్వారా గుర్తింపు కార్డు జారీ చేయడం జరుగుతుందని,ప్రస్తుతం ఈ వసతి గృహంలో 9 మంది బాలలకు గుర్తింపు కార్డులు లేవని,కార్డుల జారీకి తగిన చర్యలను త్వరలోనే తీసుకుంటామని తెలియజేశారు. అలాగే వసతి గృహ సిబ్బందితో మాట్లాడుతూ బాలలకు అందించే ఆహారంలో రాజీ పడవద్దని పరిశుభ్రమైన నాణ్యమైనఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలుర వసతి గృహ సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారం పంపిణీ చేసిన శ్రీరామమూర్తి



టి.నర్సాపురం,మేజర్‌న్యూస్: టీ నర్సాపురం మండలంలోని కేతవరం హైస్కూల్లో కూటమిప్రభుత్వం పంపిన పుస్తకాలు, యూనిఫారంను టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామమూర్తిపంపిణీచేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జయ్యవరపు శ్రీరామమూర్తి మాట్లాడు తూ పాఠశాలలు ప్రారంభించిన తేదీ నాడే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు చేసిందని, ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నా ఈ పథకం వర్తింప చేసిందని, ప్రతి ఇల్లు సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని శ్రీరామ మూర్తి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోజయ్యవరపు వెంకటేశ్వర రావు, ఎస్ఎంసి చైర్మన్ గంట బుచ్చిబాబు, గ్రామ ఉప సర్పంచ్ భీమవరపు జగన్ మోహన్ రావు, తెలుగుదేశం గ్రామకమిటీఅధ్యక్షులు జయ్యవరపు శ్రీనివాసరావు స్కూల్ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో వైద్యానికి సాయం

మొదటిపేజి తరువాయి

కార్యాలయంలో నియోజకవర్గంలో పేద వర్గాలకు వైద్య ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిగా 92 మందికి 68లక్షల చెక్కులను కూటమినాయకులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా మంత్రి రామా నాయుడు మాట్లాడుతూ నాడు జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించిపేదలకు వైద్యాన్ని పూర్తిగా దూరం చేశారన్నారు. .పేదలకు వైద్య సాయం అందించలేక మానవత్వాన్ని మరిచిన వ్యక్తి జగన్ అని పేర్కొన్నారు.నేడు చంద్రబాబు అధికారంలోకిరాగానేమానవత్వంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించారన్నారు. కూటమి ప్రభుత్వ 11 నెలల పాలనలో 50 వేల 235 మందికి సుమారు 349 కోట్లు వైద్య సాయం అందించడం జరిగిందని ఒక్క పాలకొల్లు నియోజకవర్గంలోనే నాలుగు కోట్లకు పైగా వైద్యశాయం అందించినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో ఆసుపత్రుల యాజమాన్యాలకు వైద్య సేవలు కింద చెల్లించాల్సిన నిధులను సైతం ఎగ్గొట్టగా ప్రభుత్వమే చెల్లించిందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర విధ్వంసమే కాకుండా ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి చిల్లు కుండ ఇచ్చి వెళ్ళిపోయాడన్నారు. లిక్కర్, ఇసుక, గనులు, విలువైన భూముల ద్వారా లక్షల కోట్లను సొంత జేబులోకి వేసుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు రాష్ట్ర టిడిపి కార్యదర్శి పిచ్చెట్టి బాబు పట్టణ టిడిపి అధ్యక్షులు జీవీ ,తమ్మినేని సత్యనారాయణ , చిన్న వెంకన్న కర్ణ గౌర్నాయుడు వల్లభ శ్రీనివాస్ అల్లం తాతాజీ జగ్రోత్ రాంబాబు మల్లంపల్లి పకీర్ బాబు బిరుదుకోట సోమశేఖర్ కోటమి నాయకులు బోనం నరసయ్య తుల రామలింగేశ్వర రావు సీడగం సురేంద్ర కొమ్ముల దినేష్ బెట్ట లక్ష్మీనారాయణ పినిశెట్టి శ్రీనివాస్ కపర్తి జక్కంపూడి కుమార్ కొలికొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు,రేపు కొల్లేరులో పర్యటించనున్న 'సుప్రీం'సాధికారిత కమిటీ

మొదటిపేజి తరువాయి

మంగళ, బుధవారాల్లో సాధికారిత కమిటీ పర్యటించే ప్రాంతాల ప్లాన్‌ను తయారు చేసేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందన్నారు.రెండు రోజుల పర్యటన అనంతరం బుధవారం ఏలూరు కలెక్టరేట్‌లో కొల్లేరుకు సంబంధించిన వినతులను స్వీకరించడం జరుగుతుందన్నారు. పశ్చిమగోదావరిజిల్లాలోని ఆకివీడు మండలంలోని కొల్లేరు వాసులు కూడా సమస్యలను అందజేయ వచ్చన్నారు.శాసన సభ్యులు డా.కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ వేత్తలు, కొల్లేరులో కొన్ని వందల సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న ప్రజలు వారి అవసరాలు, వారి సమస్యలు, జిరాయితీ భూములకు సంబంధించి పరిశీలనకోసం సుప్రీం సాధికారిత కమిటీ జిల్లాలో పర్యటించనున్నదన్నారు. కొల్లేరులో వాస్తవ పరిస్థితులు పరిశీలించి మూడు నెలల్లో నివేదిక సమర్పించాలని కమిటీని సుప్రీంకోర్టుఆదేశించడం జరిగిందన్నారు. కమిటీ మంగళవారం నిడమర్రు ప్రాంతంలో జిరాయితీ భూములను, బుధవారం కైకలూరు ప్రాంతంలోని ఆటపాక, కొల్లేటికోటలో పర్యటించడం జరుగుతుందన్నారు.శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ సుప్రీంకోర్ట్ నియమించిన సాధికారిత కమిటీ మంగళవారం నిడమర్రులో పర్యటిస్తుందని, కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యలు, కొల్లేరు పరిరక్షణ, తదితర అంశాలను కమిటీ దృష్టికి ప్రజలు తీసుకువస్తారన్నారు.కమిటీ ఏలూరులో సమావేశం సమయంలోఉంగుటూరు నియోజకవర్గంలోని కొల్లేరు ప్రాంత ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తారని చెప్పారు. వీరివెంట ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఎఫ్ఓ (వైల్డ్ లైఫ్) బి.విజయ,తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యే భవిష్యత్‌కి బలం

మొదటిపేజి తరువాయి

పార్లమెంట్ జిల్లా పార్టీ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి తదితరులు తన దృష్టికి తీసుకురావడంతో అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు . పాఠశాలను ఆదర్శ పాఠశాలగా గుర్తించేందుకు కనీసం 45 మంది విద్యార్థులు అవసరమన్న నిబంధనను నెరవేర్చేందుకు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమన్నారు. బీజేపీ నర్సాపురం పార్లమెంటు కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు మాట్లాడుతూ, గ్రామంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి తాను రూ.5వేలు చొప్పున ప్రోత్సాహకాన్ని అందించేందుకు సిద్ధమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, డీఈఓ నారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు కరిమెరక నాగరాజు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి సాయి దుర్గరాజు, దాతలు నంబూరి కృష్ణంరాజు, రాజేష్ వర్మ, గ్రామ ప్రముఖులు పేరిచర్ల బాలరాజు, చినదేవన్.రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలు సుమారు 25 మంది విద్యార్థులకు రూ.5,000చొప్పునఆర్థికసహాయాన్ని అందించారు. విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, యూనిఫారంలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న మంచినీటి చెరువును కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ పరిశీలించారు.

## 'తల్లికి వందనం'తో ప్రతి ఇంట్లో ఆనందం

మొదటిపేజి తరువాయి

విద్యార్థుల్లో బీసీలు 29.82 లక్షల మంది ఎస్సీ విద్యార్థులు 11.76 లక్షల మంది, ఎస్టీ విద్యార్థులు 4.26 లక్షల మంది, మైనారిటీ విద్యార్థులు 66,500 మంది, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు 8.44 లక్షల మంది ఉన్నారని ఎంపీ పేర్కొన్నారు.

తమ ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తే, గతంలో వైఎస్ఆర్‌పి ప్రభుత్వం 42 లక్షల మందికే ఇచ్చిందని, గతం కన్నా 25 లక్షల మంది అదనంగా ఈసారి లబ్ది పొందుతున్నారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రూ.8,745 కోట్లు ఇస్తే, గతంలో రూ.5,540 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, గత ప్రభుత్వం కంటే రూ.3,205 కోట్లు అదనంగా ఈ పథకం కోసం తమ ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఎంపీ వివరించారు. అంటే ఈ లెక్కన 5 ఏళ్ల కాలానికి వాళ్లకంటే రూ.16,000 కోట్లు ఎక్కువ ఇస్తున్నామని ఎంపీ తెలిపారు. సంక్షేమం అయినా అభివృద్ధి చేయాలన్నా అది తమ ప్రభుత్వానికే సాధ్యపడుతుందని నిరూపించినట్లు ఎంపీ స్పష్టం చేశారు.

# కొంతేరులో విషాదం- ఉరి వేసుకుని మహిళ మృతి



**యలమంచిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని కొంతేరు గ్రామానికి చెందిన చింతానర్స మాంబ (65)ఉరి వేసుకుని చనిపోయిన విషాద సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గత ఆరు నెలల క్రితం ఆమె భర్త లక్ష్మణరావు చనిపోయారు. దీంతో భీమవరం నుంచి య లమంచిలి మండలం కొంతేరు వచ్చి స్వగ్రాంలో స్థిరపడింది. ఆమెకు నిఖిల్ సాయి, వికాస్ అనే ఇరువురు కుమారులున్నారు.అద్దె గృహంలో ఉంటూ ఇంజనీరింగ్ చదివిస్తోంది. అయితే నిఖిల్ సాయి ఆ ఇంటి పక్కనే ఉన్న ఓఅమ్మాయిని ప్రేమించాడు.డిసెంబర్ 14న ఆఅమ్మాయి పుట్టినరోజు అయితే అమ్మాయికి నిఖిల్‌కి గొడవ జరిగింది. దీంతో వీడియో కాల్ లో అమ్మాయితో మాట్లాడుతుండగానే ఆరు నెలల క్రితం నిఖిల్ సాయి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆసమయంలో నిఖిల్ సాయి కుటుంబ సభ్యులు ఎటువంటి ఆందోళన చేయకుండా మృత దేహాన్ని ఖననం చేశారు. అయితే గ్రామంలో ఆఅమ్మాయి వలనే నిఖిల్ సాయి చనిపోయాడని విమర్శలు వినిపించాయి. దీంతోఆ అమ్మాయి తండ్రి అడ్డాల నాగేశ్వరరావు తన కుమార్తెను అల్లరి పాలు చేస్తున్నారని వారిపై పోక్స్ కేసు నమోదు చేయాలని హైకోర్టులో పిల్ వేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి చింతా లక్ష్మీ నర్సమాంబను నరసాపురం కోర్టులో హాజరు పరిచారు. ఒకవైపు కుమారుడి మరణం, మరోవైపు హైకోర్టులో కేసు తో చెందిన విసిగి పోయిన నరసమాంబ శనివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆగ్రహానికి గురైన మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులుఆమె మృతతదేహాన్ని అడ్డాల నాగేశ్వరరావు ఇంటి ఎదుట ఉంచి గత రెండు రోజులుగా ఆందోళన చేశారు. నర్సమాంబ బంధువుల ఫిర్యాదు మేరకు నాగేశ్వరావుపై కేసు నమోదు చేసి మృతదేహానికి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికీ తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యలమంచిలి ఎస్ఐ ఎస్ఐ కె. గురయ్య తెలిపారు.

## జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారిగా షబ్నం





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏలూరు జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారిగా ఎస్.కె.షబ్నం సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఇంతవరకు తాను రాజమండ్రి డిపో మేనేజర్ గా పనిచేశానని,అంతకుముందు తణుకు డిపో మేనేజర్ గా పనిచేసిన అనుభవం ఉందని ప్రయాణికులకు కావలసిన మంచి బస్సులని ఏర్పాటు చేసి ప్రయాణంలో ఎలాంటి వడిదుడకులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటానని అదేవిధంగా మూడు డిపోలలోని డిపో మేనేజర్లు సూపర్వైజర్లు సిబ్బందితో కలిసి ఒక యూనిటీగా సమిష్టిగా పనిచేస్తామని అదేవిధంగా కార్మికులకి ఎలాంటి సమస్యలున్న వాటిని జాగ్రత్తగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని మరింత మెరుగైన సేవలకి మంచి కృషి చేస్తానని డిపో మేనేజర్‌గా 14 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉందని తెలియజేశారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## 18న అల్లం గోపాలరావు సంతాప సభ

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఈ నెల 18వ తేదీ బుధవారం సాయంత్రం 5 గంటలకు సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఏలూరు జిల్లా గుండుగొలను గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా మాజీ కార్యదర్శి, ఏలూరు చైతన్య వేదికలో క్రీయాశీల పాత్ర వహించిన , సినీ నటుడు, బుల్లితెర కళాకారుడు అల్లం గోపాల రావు సంతాప సభ జరుగుతుంది. ఏపీ ప్రజానాట్యమండలి, చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరుగుతుందని ప్రజానాట్యమండలి ఏలూరు కార్యదర్శి తమ్మా విశ్వేశ్వరరావు, చైతన్య వేదిక అధ్యక్షులు పి.యస్ చందు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజానాట్యమండలి కళాకారులు,చైతన్య వేదిక సభ్యులు,గోపాల రావు అభిమానులు సంతాప సభకు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఐద్వా నాయకురాలు తెన్నేటి లక్ష్మీ మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటు





**యలమంచిలి, మేజర్‌న్యూస్ :**చించినాడ పోరాట యోధురాలు, ఐద్వా నాయకురాలు తెన్నేటి లక్ష్మి మృతి కుటుంబానికి, సిపిఎం పార్టీకి తీరనిలోటని ఆపార్టీ మండల కార్యదర్శి కానేటి బాలరాజుఅన్నారు. మండలంలోని చించినాడలోని సంపతరావు స్వగృహం నందు మూడు శాఖలకు సంబంధించిన పార్టీ సభ్యులు ఘనంగా నివాళు లర్పించారు.ఈకార్యక్రమంలో తెన్నేటి నాగరాజు, తెన్నేటి.శివాజీ,తెన్నేటిస్టాలిన్, ముమ్మిడి వరం ఆంజనేయులు, గోగినేని సత్యనారాయణ,ఆకుమర్తి రత్నం, చెట్టుమి భాస్కరరావు, ముస్కోడి జయశ్రీ, చిట్టిమి మణి తదితరులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదులు ప్రారంభం



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** తిరుమలదేవి పేట గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ అయిన పాఠశాల అదనపు తరగతి గదులు కీర్తి శేషులు తోట సుబ్బారావు జ్ఞాపకార్ధం వారి కుమారుడు, తెలుగుయువత రాష్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ నిర్మాణం చేసిన అదనపు తరగతి గదులను తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలంవెంకటేశ్వరరావు సోమవారం ప్రారంభిం చారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాల అదనపు తరగతి గదులు నిర్మాణం చేసిన తోటలక్ష్మీ నారాయణను శీలం అభినందించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధి కారిణి ఎస్ కళ్యాణి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,పాఠశాల సిబ్బంది,గ్రామ పెద్దలు ,కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికా బద్ధంగా విద్యనభ్యసించాలి



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:** విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరో హించాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య దర్శి శీలం వెంకటేశ్వరరావు అన్నారు. వెలగపాడు పంచాయతీలోని వీరభద్రంవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలోవిద్యార్థులకుయూని ఫారం,పాఠ్య పుస్తకాలు సోమవారంపంపిణీ చేసిమధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంకార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికసదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు సన్న బియ్యంతో పౌష్టికాహారం అందిస్తున్నట్లు శీలంవెంకటేశ్వరావు తెలిపారు. సూపర్ సిక్స్అమలులోభాగంగా ఆర్ధికంగా వెనుకబడిన కుటుంబాలకు తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల బ్యాంక్ ఖాతాల్లో అర్హులందరికీ డబ్బులు జమచేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలగపాడు సర్పంచ్ జలపాలు,మామిళ్ళ అర్జున రావు,గుజ్జుల రామకృష్ణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తులు





**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి హైకోర్టు న్యాయమూర్తులు లలిత బసవ రాజు పాట్నా, షాలిని మిశ్రా, జి నవీన్‌కుమార్‌సోమవారం సాయంత్రం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు,పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలుకి స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు.అనంతరంఆలయఏఈఓ రమణరాజు, సూపరిం టెండెంట్ హైగ్రీవాచార్యులు స్వామివారి జ్ఞాపికను అందించారు.

# షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న విద్యార్థులకు సత్కారం

**పెదవేగి,మేజర్‌న్యూస్:** అవార్డులు విద్యార్థులకు స్ఫూర్తినిచ్చి, వారిలో చైతన్యం నింపుతాయని ఎస్ఎంసీ హైస్కూల్ కరస్పాండెంట్ సీహెచ్. అవినాష్ రాజు అన్నారు. ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో పెదవేగిలోని ఎస్ఎంసీ హైస్కూల్ విద్యార్థులు మ గురు రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన ప్రైనింగ్ స్టార్ అవార్డులు అందుకున్నారు. పెదవేగి మండలంలో మొత్తం ఏడుగురు విద్యార్థులను ఈ అవార్డులు వరించగా, అందులో ఎస్ఎంసీ హైస్కూల్ విద్యార్థులు ముగ్గురు ఉన్నారు. కాగా ఎన్ఎంసీ పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షైనింగ్ స్టార్ అవార్డులు అందుకున్న తాత జాహ్నవి, బొల్లా జస్వంత్, కె.హాసినిలను శాలువాతో సత్కరించి రూ.5వేలు నగదును ప్రోత్సాహ కంగా అందించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ అవినాశ్రజు మాట్లాడుతూ అవార్డులు, రివార్డులు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతాయ న్నారు. ఒకరికి పచ్చిన అవార్డులను చూసి ఇతర విద్యార్థులు స్ఫూర్తిని పొంది మరింతగా రాణించడానికి దోహదపడుతు ందని ఆయన చెప్పారు. మా పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రైనింగ్ స్టార్ అవార్డులు అందుకోవడం గర్వకారణమని ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాద్యాయుడు నాగేంద్ర, ఉపాధ్యాయులు మల్లిక, శుభాకర్, వినీల తదితరులు పాల్గొన్నారు.



# వైయన్ కళాశాలలో ఫ్యాకల్టీ శిక్షణ ప్రారంం



**నర్సాపురం,మేజర్‌న్యూస్** :శ్రీ వై.యన్. కళాశాల, పి.జి. సెమినార్ హాల్ లో ఐ.క్యు.ఎ.సి. సెల్ అద్వర్యంలో "విద్యావ్యవస్థలో వస్తున్న సంస్కరణలు, టీచింగ్, రీసెర్చ్ మేధడాలజి" అనే అంశంపై అయిదు రోజుల ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభమయ్యింది.దీనిలో భాగంగా మొదటి రోజు సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కే.రామ్మోహనరావు ముఖ్య అతిదిగా విచ్చేసి మాడ్లాడుతూ , 'విద్య వ్యవస్థలో వస్తున్న మార్పులు, మేజర్, మైనర్ సబ్జక్ట్స్, ఇంటర్నిషిప్ ప్రాజెక్ట్స్, స్కిల్స్ అభివృద్ధి చేసుకోవడం,ఆన్‌లైన్‌లెర్నింగ్ వంటి సంస్కరణలు ద్వారా అధ్యాపకులు నాణ్యమైన విద్యను అందిచవచ్చని , అందుకు గాను అవగాహన కల్పించే ఉద్దేశ్యముతో ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కు విచ్చేసానని అన్నారు.అధ్యాపకులుకంప్యూటర్‌నాలెడ్జి,స్కిల్స్, నవకల్పనలు. ప్రపంచానికి నిన్ను నీవు పరిచయం చేసుకోవాలి అంటే నీ అలోచనలకు పదును పెట్టినీ అవసరంప్రపంచానికి,సంస్థలకుఉన్నదని నిరుపించుకోవాలంటే నీలో స్కిల్స్ పెంపొందించుకోవాలని అన్నారు. అధ్యాపకులు రీసెర్చ్, పబ్లికేషన్స్ ప్రచురించడం ద్వారా, సేమినార్స్ కు అటెండ్ అయి రీసెర్చ్ పేపర్స్ ప్రెసెంట్ చేయడం ద్వారాప్రతి వారు తమ ఆలోచన విదానం మార్చుకొంటూ క్రొత్త ఆలోచనలతోనే అనేక నవకల్పనలు వస్తున్నాయని,దానిద్వారానే అనేక క్రొత్తవ్యాపారాలు, స్టార్ట్ అప్స్ వస్తున్నాయి అందుకుగాను అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఇండస్ట్రియల్ రివల్యూషన్ వచ్చినట్లే ఎడ్యుకేషన్ లో కూడా రివల్యూషన్ వస్తున్నాయి. 4.0 నుంచి 5.0గా ఎడ్యుకేషన్ రివల్యూషన్ వచ్చింది. టెక్నాలజీకి యువత బానిస కాకుండా టెక్నాలజీ ఉపయోగించు కొంటూ సంకల్పబలంతో అభివృద్ధి పదం వైపు విధ్యార్థిని విధార్ధులు పయనించే విధంగా అధ్యాపకులు కృషి చెయ్యాలి. మిగిలిన దేశాలతో పోలిస్తే మన భారతదేశంలో యువత ఎక్కువ శాతం ఉందని అందుకు గాను డిమోగ్రఫికాల్ డివిడెండ్, ఇంక్లుసివ్ ఎడ్యుకేషన్ ద్వారా మన భారతదేశ అభివృద్ధి సాద్యమని, అందుకు గాను ప్రతి అద్యాపకుడు వారిని ప్రోత్సహించాలని' అన్నారు.ళాశాల వైస్ ప్రెసిడెంట్ డా. చినమిల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ 'ఉన్నత విద్యా మండలి తీసుకొని వస్తున్న సంస్కరణలు వలన ఉన్నత విద్యలో నాణ్యతా ప్రమాణాలను పెంచవచ్చునీ, శ్రీ వై.యన్. కళాశాల లో అనేక మౌలిక వసతులను కల్పిస్తున్నామని అందువలననే విద్యార్థినివిద్యార్ధులకు నాణ్యతకల్గిన విద్యను అందించటంతో పాటుగా నైపుణ్యంపెంపొందే విదంగా హెచ్.ఆర్.డి సెంటర్, ఇన్నోవేషన్ అండ్ ఎంట్రీప్రేన్యూర్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని, రీసెర్చ్ సెంటర్ ద్వారా వై. యన్. కళాశాలలో రీసెర్చ్ కి పెద్ద పీట వేశామని' అన్నారు. సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాక్టర్ అందే రామ సతీష్, రీసర్చ్ ఎడ్వైజర్, ఆర్.వి. సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపల్ డా.చింతపల్లి కనకారావు, పిజి డైరెక్టర్ డా. ఎన్. చింతారావు, కళాశాల డీన్ డా.గంధంశ్రీరామకృష్ణ, ఎం.బి.ఎ.హెడ్ డా.ఆర్.పార్ధసారధి, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ కే.ఎస్.వి. రంగారావు, శ్రీ బెజవాడ వెంకటరత్నం,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పొందాలంటే రైతులు ఈకేవైసి చేయించాలి

– వ్యవసాయ అధికారి గంగాధర్



జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాసటగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం పొందాలంటే రైతులు తప్పనిసరి రైతు సేవ కేంద్రాల్లో ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి గంగాధర్ తెలిపారు. సోమవారం రైతు సేవా కేంద్రం దర్భ గూడెంలో ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి పొందాలంటే ఓటిపి ద్వారా నమోదు చేసే అవకాశం లేదని తప్పనిసరి రైతులు రైతు సేవ కేంద్రం వద్ద ఈ కేవైసీ వేయాలని అన్నారు. అర్హత ఉన్న రైతుల జాబితా మీ పొలం ఉన్న రైతు సేవా కేంద్రం ల వద్ద ఉన్నది అని తెలిపారు.ఈ కే వై సి వేలు ముద్ర వేసిన రైతులకు మాత్రమే అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుంది అని తెలిపారు.కావున రైతులు సోమవారం నాడు వారికి సంబంధించిన రైతు సేవా కేంద్రాల వద్ద అర్హతఉన్న రైతుల జాబితా పరిశీలించుకొనిఈ కేవైసి చేయుంచుకోవాలనీ రైతులకు విజ్ఞప్తి చేశారు.

## చెట్టు మొద్దు విరిగిపడడంతో కూలీ మృతి



పెదవేగి,మేజర్‌స్న్యూస్ : చెట్లు నరుకుతున్న కూలీపై చెట్టు మొద్దు విరిగిపడడంతో అతను తీవ్ర గాయాల పాలై ఏలూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన పెదవేగి మండలం విజయరాయి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మృతుడు దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామానికి చెందిన యడ్లపల్లి రాటాలు (55)గా గుర్తించారు. విజయరాయి గ్రామంలో కొందరు కూలీలతో కలిసి చెట్లు నరుకుతుండగా ఈ ఘటన జరిగింది. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు.

# కోడూరు ఎంపీయూపీ స్కూలు కొనసాగాలి





**– ఎస్ఎంసి చైర్ పర్సన్,ఎంపీడీవో,ఎంఈఓకు వినతి**

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్** : దశాబ్దాలనాటి నుండి నిర్వహిస్తున్న ఎంపీయుపి స్కూల్ తొలగించడంపై ఎస్ఎంసి చైర్‌పర్సన్ , సభ్యులు ఎంపీడీవో వై రామకృష్ణకు , ఎంఈఓ కే నరేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఎంపీయుపి స్కూలు సుమారు 60మంది విద్యార్థులు చదువుతున్నారని విద్యాసంవత్సరంలో 6,7,8 తరగతులను తొలగించి పెదపాలపర్రు జడ్పీ ఉన్నత పాఠశాలకు లేదా ముదినేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే సుమారు 9కి.మీ దూరం వెళ్లాల్సి వస్తుందని రహదారి పూర్తిస్థాయిలో శిథిలమైందని రహదారి సౌకర్యం లేని ఈ పరిస్థితుల్లో బాలికలు , బాలురు ఏ విధంగా చదువు కుంటారని ఈ నిర్ణయాన్ని వెంటనే ప్రభుత్వం ఉపసంహరించు కోవాలన్నారు. తక్షణం పాఠశాల తరగతులు నిలుపుదల ఉత్తర్వులను రద్దుచేసి యధావిదంగా కొనసాగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎస్ఎంసి చైర్ పర్సన్ పి అశోక్ కుమార్ , మద్దా రత్నకుమారి , జాలి భాగ్యలక్ష్మి,ఎన్ నాగరాజేశ్వరి,డి అనూష , రమణ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ప్రేతానికి దహన సంస్కారాలు

– నిర్వహించిన పోలీసులు,మున్సిపల్ సిబ్బంది



**చింతలపూడి,మేజర్‌స్న్యూస్** : చింతలపూడిలో బిక్షాటన చేసే ఉబ్బల సోమయ్య (55-60)మధ్య వయస్కుడు గత రాత్రి అనారోగ్య కారణాలతో మృతి చెందాడు.నా అనేవారు లేని సోమయ్య ది ఏలూరు జిల్లా చాట్రాయి మండలం కోటపాడు స్వగ్రామంగా తెలుస్తుంది. గత కొంతకాలంగా చింతలపూడిలోనే భిక్షాటన చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నాడు. విషయం తెలుసుకున్న చింతలపూడి పోలీసులు పంచనామా నిర్వహించి మున్సిపాలిటీ వారి సహకారంతో సమాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఇతని సొంతవారు ఎవరైనా ఉన్న యెడల 94407 96675, 9959008099 నెంబర్లకు కాల్ చేసి వివరాలు తెలియజేయవల సినదిగా పోలీసు కోరారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్** : అనేక ఏళ్లుగా పోడు భూముల వ్యవసాయం కొనసాగిస్తున్న సాగుదారులకు పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ మాస్ లైన్ ప్రజపంథ పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కే గౌస్ పేర్కొన్నారు.మండలంలోని రెడ్డి గూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆదివాసీల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపి కాలం వెళ్ళ దీయడం తగదని అన్నారు.పోడు వ్యవసాయం సాగుదారులను కొంతమందిఅధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, అక్రమాలు మానుకోవాలని హితవు పలికారు.ఐటీడీఏ పీవో ,జిల్లా కలెక్టర్ పోడు సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి పట్టాలు మంజూరు చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు ముత్యాలరావు,సిరికొండ రామారావు, కట్టాం వీరాస్వామి,సోయం చంద్రరావు,ఆశి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీవర్స్ కాలనీ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ



**నరసాపురం,మేజర్‌న్యూస్** : స్థానిక25 వ వార్డు నందమూరి వీవర్స్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం స్కూల్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకుటెస్ట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అల్లాడ సోమేశ్వరి జనసేన నాయకులు బాసిన కోటి టిడిపి ఆకాశపు వేణుధర్ టిడిపి యూనిట్ ఇంచార్జ్ మావూరి ఆనంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 18వ తేదీ నుండి ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్‌పై శిక్షణ

**ఏలూరు,మేజర్ స్న్యూస్** : యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఏలూరులో 18వ తేదీ నుండి ఉచితంగా 30 రోజులపాటు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ పై శిక్షణ ఇవ్వబడునని సంస్థ డైరెక్టర్ ఎం.ఫణి కిషోర్ సోమవారం తెలిపారు. శిక్షణా సమయంలో భోజనం, హాస్టల్ వసతి పూర్తిగా ఉచితమని,శిక్షణ పూర్తి చేసిన వారికి ఉచితంగా టూల్ కిట్టు ఇవ్వబడును ఆయన తెలిపారు. (శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు బ్యాంకు నుండి సర్టిఫికెట్,అర్హులైన అభ్యర్థులకు ముద్రలోను సిఫారసు చేయబడును)వివరముల కోసంక్రిందినంబర్లను 9948565256, 95330 79471 సంప్రదించవచ్చున్నారు.

# జిందాల్ ఆధ్వర్యంలో రిటైలర్ మీట్ 'మిలాప్'




ఏలూరు,మేజర్‌న్యూస్ : ప్రతిష్టాత్మక బిసి జిందాల్ గ్రూప్‌లో భాగం,భారతదేశంలోని ప్రముఖ డౌనస్ట్రీమ్‌స్టీల్‌ఉత్పత్తుల తయారీదారులలో ఒకటైన జిందాల్ (ఇండియా) లిమిటెడ్, ఏలూరులో మిలాప్ అనే రిటైలర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంపెనీ సీనియర్ కంపెనీ అధికారులు హాజరయ్యారు, ఈ ప్రాంతంలోని ప్రముఖ రిటైలర్లతో సంభాషించడానికి, వారితో సంభాషించడానికి ఈ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం కంపెనీ అధీకృత డీలర్ మెస్సర్స్ టిజి రూఫింగ్ ఇండస్ట్రీ సహకారంతో జరిగింది. దాదాపు 60 మంది రిటైలర్లు హాజరయ్యారు. భారతదేశం అంతటా తన భౌగోళిక ఉనికిని మరింత బలోపేతం చేయాలనే జిందాల్ (ఇండియా) లిమిటెడ్ వ్యూహానికి అనుగుణంగా, ఈ కార్యక్రమంలో కంపెనీ తన అధునాతన పూతతో కూడిన స్టీల్ ఉత్పత్తుల శ్రేణిని ప్రదర్శించింది, ప్రతి ఒక్కటి అధిక పనితీరు,మన్నికను నిర్ధారిస్తూ వివిధ పరిశ్రమల నిర్దిష్ట డిమాండ్‌లను తీర్చడానికి రూపొందించబడింది. వీటిలో జిందాల్ (ఇండియా) లిమిటెడ్ నుండి వచ్చిన జిందాల్ సబ్రంగ్ కూడా ఉంది, ఇది బహిరంగ అనువర్తనాల్లో అసాధారణమైన తుప్పు నిరోధకతతో రంగు-పూతతో కూడిన ఎంపికల శక్తివంతమైన శ్రేణిని పరిచయం చేయడం ద్వారా ఉక్కు సౌందర్యాన్ని పునర్నిర్వచిస్తుంది.అదనంగా, కంపెనీ జిందాల్ న్యూకలర్ం గురించి రిటైలర్లకు తెలియజేసింది, ఇది ప్రీమియం పూతతో కూడిన స్టీల్ ఉత్పత్తుల పరాకాష్టను సూచిస్తుంది, ఇది అధునాతన సాంకేతికత, సౌందర్య బహుముఖ ప్రజ్ఞ ,దీర్ఘకాలిక మన్నిక కలయికను అందిస్తుంది. జిందాల్ (ఇండియా) లిమిటెడ్ నుండి ఉత్పత్తి సమర్పణ, ప్రత్యేక పూత ప్రక్రియతో రూపొందించబడింది, ఇది స్టీల్ షీట్ తుప్పు,రంగు మసకబారడానికి అసాధారణంగా నిరోధకతను కలిగిస్తుంది.ప్రముఖ జాతీయ సంస్థగా, జిందాల్ (ఇండియా) లిమిటెడ్ భారతదేశంలోని తూర్పు ,దక్షిణ మార్కెట్లలో బలమైన స్థానాన్ని ఏర్పరచుకుంది.మిలాప్ రిటైలర్ మీట్ అనేది ఏలూరు మార్కెట్లో బలమైన డిమాండ్‌ను ఎదుర్కొంటున్న మా ప్రీమియం,వినూత్న సమర్పణల గురించి రిటైలర్లకు అవగాహన కల్పించడానికి ఒక వ్యూహాత్మక చొరవ,అని జిందాల్ (ఇండియా) లిమిటెడ్ ప్రతినిధి తెలిపారు.ఈ చొరవలో భాగంగా, జిందాల్ (ఇండియా) లిమిటెడ్ ప్రతినిధులు ఈ ప్రాంతం కోసం కంపెనీ ప్రణాళికలను చర్చించారు, రిటైలర్ల నుండి ప్రత్యక్ష అభిప్రాయాన్ని సేకరించారు. వారు ఎదుర్కొంటున్న ఏవైనా సవాళ్లను పరిష్కరించారు. ఇది జిందాల్ (ఇండియా) లిమిటెడ్ రిటైలర్ భాగస్వాములతో నెట్‌వర్క్ చేయడానికి, కంపెనీకి ఈ ప్రాంతం అంతటా వృద్ధిని సాధించడానికి ,విశ్వసనీయ భాగస్వామిగా కంపెనీ స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి సహాయపడింది.

# సీసీ కెమెరాలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ శివ కిషోర్



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్లో ఆధునిక సీసీ కెమెరాల వ్యవస్థను ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సాంకేతికపరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తున్నా మని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఇటీవలి కాలంలో ఇతర రాష్ట్రాల్లో చోటుచేసుకుంటున్న ఎన్కౌంటర్ల నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, జిల్లా షెల్టర్ జోన్ ప్రాంతాల్లో కుంబింగ్ నిర్వహించామని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో భద్రతను కఠినంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంను సోమవారం జంగారెడ్డిగూడెం డిఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ఉపయోగించి ఫిర్యాదుల ప్రక్రియను పారదర్శకంగా, కాగిత రహితంగా నిర్వహించారు. ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను స్వయంగా ఎఐ బోట్ కు అందచేసారు.ఈ ప్రాజెక్ట్ ఫిర్యాదుల ప్రక్రియను సులభతరం చేయడమే కాకుండా, పారదర్శకతను,జవాబుదారీతనాన్ని గణనీయంగా పెంచుతుంది అని పిర్యాధిదారుడికి ఒక కాపీ ఉచితముగా ఇవ్వబడును అని తెలిపారు. స్వీకరించిన ఫిర్యాదులను తక్షణ విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర, ఇన్స్పెక్టర్ కృష్ణ బాబు,ఎస్సై జబీర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల వసూళ్లు పెంచేందుకు పక్కా ప్రణాళిక




- నూరుశాతం జిఎస్టీ, తదితర పన్నులు వసూళ్లు చేయాలి
- జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లాలో వాణిజ్య పన్నులు వసూళ్లు పెంచేందుకు పక్కా ప్రణాళిక అమలు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు.సోమవారం సాయంత్రం వాణిజ్య పన్నులకు సంబంధించి జిఎస్టీ లక్ష్యసాధన, వృత్తిపన్ను వసూలు అంశాలపై వాణిజ్య పన్నులు, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో జిఎస్టీ ఏరియర్స్ 50 కోట్లు రూపాయలు వసూలు చేయాల్సివుండగా ఇంతవరకు 8 కోట్లు రూపాయలు మాత్రమే వసూళ్ళ చేయడంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. అదే విదంగా జిఎస్టీ జూన్ నెల వరకు సుమారు 55 కోట్లు రూపాయలు వసూలు చేయాల్సివుండగా కేవలం 10 కోట్లు మాత్రమే వసూళ్ల చేసినట్టు వాణిజ్యపన్నుల శాఖ నివేదించగా దీనిపై కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే సంబంధిత శాఖల ద్వారా సమాచారం పొంది నూరుశాతం లక్ష్యాలుసాధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలు శాఖకు సంబంధించి జిఎస్టీ సంబంధిత పరిశ్రమల పూర్తిసమాచారాన్ని పొందాలన్నారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, మెడికల్ ఇంజనీరింగ్ కళాశాలలు, ఫార్మసీకి సంబంధించి పిడిఎస్, పిటి వసూళ్లపై దృష్టి పెట్టాలన్నారు.వైద్యులు, న్యాయవాదులు తదితర వృత్తి నైపుణ్యులతో సమావేశం నిర్వహించాలని సూచించారు. జిల్లాలో పన్ను వసూళ్లపై దృష్టిపెట్టాలని ఆయా శాఖల వారీగా నిర్దేశించాల్సిన విధివిధానాలను పంపడంతోపాటు పన్ను వసూళ్లకు తీసుకుంటున్న చర్యలపై మంగళవారం సాయంత్రానికల్లా నివేదిక సమర్పించాలని వాణిజ్య పన్నుల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనరు రామకోటేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఎల్డిఎం డి. నీలాద్రి, పరిశ్రమల శాఖ జిఎం. సుబ్రహమణ్యేశ్వరరావు,వాణిజ్యపన్నులశాఖ అసిస్టెంట్ కమీషనర్లు, వివిధశాఖలజిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## పిఎం సభ ఏర్పాట్లలో మంత్రి లోకేష్ తో ఎమ్మెల్యే మద్దిపాటి



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ఈనెల 21న విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ యోగ డే కార్యక్రమం జరుగనున్న నేపథ్యంలో అందులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న విషయం విదితమే. దీనికి సంబంధించి సభ ఏర్పాట్లు నిమిత్తం సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు .గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తో మంత్రి లోకేష్ తో భేటీ అయ్యారు.

## ఎమ్మెల్యే చిర్రితో స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి.



జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ : యువతీ యువకులను క్రీడలపై ఆసక్తి పెంచి రాణించేలా తీర్చిదిద్దాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వారికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన శాప్ టస్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ఉ లో స్థానం దక్కించుకున్న పోలవరం మండలం సింగన్నపల్లి కి చెందిన కొవ్వాసి జగదీశ్వరి సోమవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ని మరిది పూర్వకం గా కలిశారు,ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు పుష్ప గుచ్చం అందజేసిన కొవ్వాసి జగదీశ్వరి దంపతులు శాలువాతో ఆయన్ని సత్కరించారు. శాప్‌టస్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ఉలో డైరెక్టర్ స్థానం పోలవరం నియోజకవర్గ వాసి కి దక్కడం సంతోషంగా ఉందన్నారు.అనంతరం శాప్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరిని బాలరాజు అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు.క్రీడా కారులను ప్రోత్సహించడం లో తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఎమ్మెల్యే బాలరాజు ని కలిసిన వారిలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఇరగవరం మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు జోరు



ఇరగవరం,మేజర్ న్యూస్ : మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి.5 కిలోమీటర్లు మించి మట్టిని తరలిస్తే అది చట్టరీత్యా నేరం. ఇది అధికారులకు, మట్టి గుత్తెదారులకు తెలిసినా మనల్ని ఆపేదెవారు. అన్నట్లు వ్యవహరిస్తున్నారు.ఈ వ్యహారంలో అధికారులు మౌనం వహిస్తున్నారు. మట్టిని తవ్వే క్రమంలో సంబంధిత అదికారులకు, ప్రజాప్రతినిధులకు ముడుపులు అందయానే విమర్శలు వినిపిస్తున్నాయి. మట్టి అక్రమ రవాణా అవ్వడమే కాకుండా కోట్ల రూపాయలతో నిర్మించిన రోడ్లు పాడైపోతున్నాయి. చినుకు పడితే చాలు రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. ట్రాక్టర్, లారీలపై మట్టిని తరలించడంతో రోడ్లు కుంగిపోతున్నాయి. ఈ వాహనాలపై అధిక లోడు వేయడం వలన పైన ఎత్తుగా వేసిన మట్టి రోడ్లపై పడి ప్రమాదలకు నెలవుగా మారాయి.ఇదంతా మండల, గ్రామస్థాయి అధికారుల కళ్ళముందే జరుగుతున్నా ఏమాత్రం పట్టించుకోకపోవడం విమర్శలకు దారితీస్తుంది.దీనిపై ఒకరిద్దరు గ్రామస్థాయి అధికారులు స్పందించినా బడా నాయకులు కన్నెర్రజెస్తు చర్యలు తప్పవనే బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఏదైదైనా మట్టిని అక్రమ రవాణా చేయడంవలన భవిష్యత్తులో పలు సమస్యలు ఎదుర్కోవలసిన పరిస్థితి రావచ్చునని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి




– వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, మండలంలో అన్యాక్రాంతమైన అసైన్డ్, సీలింగు, ప్రభుత్వ పోరంబోకు, హెచ్ ఓ, పీ డబ్ల్యు డి, భూములను రెవెన్యూ శాఖ స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలందరికీ పంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆగిరిపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముందుగా ఆగిరిపల్లి ప్రజా సంఘాల (సుందరయ్య) కార్యాలయం నుండి ర్యాలీగా హై స్కూల్ సెంటర్ మీదగా తహసిల్దార్కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో వేలాదిఎకరాల ప్రభుత్వభూములు అన్యాక్రాంతమయ్యాయని, పపాతిక 30 ఏళ్ల నుండి పేదలు ఈ భూముల కోసం పోరాడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకో వడంలేదని దుయ్యబట్టారు. మండలంలో చిన్న ఆగిరిపల్లి, వట్టిగుడిపాడు, సూరారం, తోటపల్లి, అడవినెక్కలం తదితర గ్రామాల్లో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు, అటవీ భూములు భూస్వాముల కనుసన్నల్లో ఉన్నాయని తెలిపారు. ఒక్క చిన్న ఆగిరిపల్లి గ్రామంలోనే సుమారు 592.15ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటిని వెంటనే రెవిన్యూ శాఖ స్వాధీనం చేసుకొని,అర్హులైన పేదలందరికీ పంచాలని డిమాండ్ చేశారు. చిన్నగిరిపల్లి గ్రామంలో ఏ డబ్బుడి భూములు 21.54 ఎకరాలు, హెచ్ ఓ భూములు 28.71 ఎకరాలు, కొండా పోరంబోకు భూములు 532 ఎకరాలు, అసైన్మెంట్ 8.38 ఎకరాలు ఉన్నాయని ఇవన్నీ భూస్వాముల చేతుల్లోనే ఉన్నాయని మండిపడ్డారు. ఈ ధర్నాకు మద్దతుగా సిఐటియు జిల్లా నాయకులు జి.రాజు,రైతుసంఘంనాయకులు పాపారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సత్తు కోటేశ్వరరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అర్జున్ రావు, కుమారి,మేరీ, సుబ్బారావు, రంగారావు పాల్గొన్నారు.

# తల్లికి వందనం దేశంలోనే ఒక చరిత్ర



– టిడిపి అధికార ప్రతినిధి డా.దాసరి శ్యామ్ చంద్ర శేషు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని తల్లికి వందనం పథకం దేశంలోనే చారిత్రక అధ్యాయాన్ని లిఖించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేఖర్ అన్నారు జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ నందు తల్లికివందనంపథక లబ్ధిదారులైన విద్యార్థులు,తల్లులతో ఏర్పాటుచేసిన కృతజ్ఞత సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు ముందుగా విద్యార్థులు, మాతృమూర్తులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం యువనేత రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రూపొందించిన విద్యార్థుల కిట్లను ఉచిత పాఠ్యపుస్తకాలను గ్రామ పెద్దలు,స్కూల్ సిబ్బందితో కలిసి విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం ద్వారా ఒకే కుటుంబంలో ఎంతమంది విద్యార్థిని విద్యార్థులు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం తెలుగు రాష్ట్రాలను కేక దేశ చరిత్రలోనే ఒక చారిత్రక అధ్యాయమని అన్నారు. అదే విధంగా మునిపెన్నడూ లేని విధంగా మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందించిన ఏకైక నాయకుడు లోకేష్ అని ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్లపల్లి రాధిక, ఉప సర్పంచ్ పొల్నాటి శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపకురాలు ఎఫ్ఎసి జ్యోతి బాబు అధ్యాపక సిబ్బంది అలాగే ఎస్ఎంసి గౌరవ అధ్యక్షుడు ఎలికే ప్రసాద్, ఎస్ఎంసి సభ్యులు రాగాని శ్రీను, గ్రామ టిడిపి కార్యదర్శి తడికలు దావీదు, ఎస్ఎంసి వైస్ చైర్మన్ తడికల సుబ్బలక్ష్మి, పులపాకుల ప్రసాద్, రామచంద్రరావు, తడికలు మోహన్ అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విద్యార్థులు,తల్లిదండ్రులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# సంవత్సరంలో రూ.1కోటి 67 లక్షలు సీఎం సహాయ నిధి





– ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్ :** తాడేపల్లిగూడెం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంవత్సర కాలంలో రూ 1 కోటి 67 లక్షలు సి.ఎమ్ రిలీఫ్ ఫండ్ ను తాడేపల్లిగూడెం నియోజకవర్గం ప్రజల ఆరోగ్య భద్రత కొరకు అందించారని, ఆరోగ్యవంతమైన రాష్ట్ర అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారని బొలిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు. స్థానిక తాడేపల్లిగూడెం జనసేన కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ పరిధిలో 28 మంది లబ్ధిదారులకు రూ. 29,63,588 చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సమిష్టి కృషితో నియోజకవర్గ అభివృద్ధి కొరకు అడిగిన వెంటనే సంవత్సర కాలంగా సీఎం రిలీఫ్ ను అందించి ఆదుకున్నారని, దేశవ్యాప్తంగా చూస్తే ఆంధ్ర రాష్ట్రంలో జరిగినంత అభివృద్ధి దాఖలాలు మరెక్కడ లేవని కొనియాడారు.వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, పైపోయిన రఘు, పాలూరి వెంకటేశ్వరరావు, చెరుకూరి సోమ చంద్రశేఖర్, మద్దాల మణికుమార్, అడబాలన్ నారాయణమూర్తి, చాపల రమేష్, ముఖేష్, పాలూరి బోరయ్య, అడ్డగర్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏడు వారాల ప్రదక్షిణలో ట్రాఫిక్కు అంతరాయం లేకుండా సూచనలు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం శ్రీ స్వామి వారు చుట్టూ ఏడు వారములు ప్రదక్షిణములు సందర్భంగా మాడ వీధులలో మెయిన్ రోడ్‌లలో ట్రాఫిక్‌ను మళ్లించుటకు పోలీస్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ రజినికుమార్. పోలీసువారితో చర్చించి భక్తులుకు ట్రాఫిక్ వల్ల ఇబ్బంది లేకుండ రక్షణ కల్పించవలసినిదిగా ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముచ్చర్ల శ్రీనివాసరావు కోరారు, ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రి సూపరింటెండెంట్ గా మాధురి



**పాలకొల్లు,మేజర్న్యూస్:** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్‌గా ప్రముఖ గైనకాలజిస్ట్ ఎర్ర మాధురి బాధ్యతలు చేపట్టారు.

## టిడిపి సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ



**కైకలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు ఆధ్వర్యంలో కలిదిండి, మిలటరీ పేట, బోగేశ్వర స్వామి లంక తదితర ప్రాంతాల్లో టిడిపి సభ్యత కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రత్నారావు మాట్లాడుతూ అన్ని వర్గాలకు తెలుగుదేశం పార్టీ సముచిత స్థానం కల్పించిందని గతంలో రూ.2 లక్షలు ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారన్నారు. అలాగే టిడిపి సభ్యత్వం కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజు అంత్యక్రియలకు రూ.10 వేలు రూపాయలు అందించనున్నారు. ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేతలు, కార్యకర్తలు, నాయకులు కలిసి రికార్డు స్థాయిలో నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వృద్ధుల అవగాహన సదస్సు



**కైకలూరు,మేజర్ న్యూస్ :** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కం.సీనియర్ సివిల్ జడ్జి వి.వి.ఎన్.వి. లక్ష్మి కైకలూరు మండలం తామరకొల్లు గ్రామంలో దాతల సహాయంతో వై. రఫాయేలు ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా వృద్ధుల సేవా సంఘంను సందర్శించారు. వృద్ధులకు చట్టాల పట్ల అవగాహన కల్పిస్తూ న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ లాయర్ పి. పవన్ కాంత్, మదర్ తెరిసా వృద్ధుల సేవా సంఘం చైర్మన్ వై.రఫాయేలు, వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాసరావు, టౌన్ కానిస్టేబుల్ స్వప్న, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారు,పి. ఎల్. వి లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వృద్ధులకి ఏ న్యాయ సహాయం కావాలన్నా మండల సర్వీసెస్ కమిటీ వారిని సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలియజేశారు. కైకలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గురజాడ ఉదయ్ శంకర్ వృద్ధుల కోసం పండ్లను పంపించడం జరిగింది. ఈ మదర్ తెరిసా వృద్ధుల సేవా సంఘమునకు రోజుకు మూడు వేల చొప్పున ఖర్చు అవుతుందని, ఎవరైనా ధాతలు ఈ సంఘమునకు సహాయం చేయగలరని మదర్ థెరిస్సా వృద్ధుల సంఘం చైర్మన్ తెలియజేశారు.

# పేదల ఇళ్ళ స్థలాల్లో పోలీస్ స్టేషన్ నిర్మాణం నిలుపుదల చేయాలి




– కలెక్టరేట్ ఎదుట మండవల్లి ఇందిరమ్మ కాలనీ లబ్ధిదారుల ధర్నా

**ఏలూరు,మేజర్ న్యూస్:** మండవల్లి శివారు తరుగుమూల లేఅవుట్ లో పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ కాలనీ స్థలాల్లోని కామన్ స్థలాన్ని పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించడం దారుణమని, ఇందిరమ్మ కాలనీ లబ్ధిదారులకు అన్యాయం చేయడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం మండవల్లి తరుగుమూల ఇందిరమ్మ కాలనీ లబ్ధిదారులు ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.
మా స్థలాల్లో పోలీస్ స్టేషన్ నిర్మాణం ఆపాలని,మా స్థలాలు పూడిక చేసి ప్రభుత్వమే ఇళ్ళు నిర్మాణం చేయాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్ మాట్లాడుతూ 2006లో అప్పటి ప్రభుత్వం ఇళ్ళు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు పేరుతో 131 మంది లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేశారని గుర్తు చేశారు.ఆ స్థలాలు లోతట్టు ప్రాంతంలో ఉండడంతో లేవలింగ్ చేసి ఆ స్థలాలలో ఇందిరమ్మ గృహాల పేరుతో వెంటనే ఇండ్లు నిర్మించి ఇస్తామని, స్థల పట్టాలను గృహనిర్మాణ శాఖ తీసుకోవడం జరిగిందని అన్నారు.పోలీస్ స్టేషన్ కు ఆ ప్రాంతంలో స్థలం కేటాయించడంతో గంటల వ్యవధిలో ఆ స్థలాన్ని మట్టితో పూడిక చేయడంతో ప్రభుత్వాలకు పేదల పట్ల శ్రద్ధ ఏమిటో అనేది అర్థమవుతుందన్నారు. పేదల ఇండ్ల స్థలాలలో పోలీస్ స్టేషన్ నిర్మాణాన్ని నిలుపుదల చేసి పేదల స్థలాలు మెరక చేసి ఇండ్లు నిర్మించుకునేలా చేయాలని డిమాండ్ చేశారు.


– లబ్ధిదారులపై జేసీ అసహనం –మాకు న్యాయం చేయాలని నీకోసంలో వినతి పత్రం అందజేసిన మండవల్లి తరుగుమూల ఇందిరమ్మ కాలనీ లబ్ధిదారులపై పోలీస్ స్టేషన్ నిర్మాణం చేయవద్దు అంటారా అంటూ బ్లాక్ మెయిల్ చేస్తున్నారా అని పేదలపై జిల్లా జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల గోడు వినకుండా అసహనం వ్యక్తం చేస్తూ నీకు పట్టాలు ఉంటే చూపించండి. మీరు అర్హులైతే దరఖాస్తులు పెట్టుకుంటే వేరే చోట స్థలాలు ఇస్తారు అంటూ జెసి మాట్లాడడంతో లబ్ధిదారులు అవాక్కయ్యారు.ఈ కార్యక్రమంలో కోట జయ, ముక్కు అలివేలు మంగమ్మ,చిగురుపాటి చింతామణి,అవనిగడ్డ వెంకటేశ్వరమ్మ, మాణిక్యం, పద్మ, మరీదు కనకదుర్గ, ఎన్.బుజ్జమ్మ, కసిరెడ్డి ప్రసన్న, జి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** ప్రకృతి ప్రసాదించిన వస్తువులతో సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన పంటలను ఆహారంగా తీసుకుంటే వ్యాధులు దరి చేరవని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు అవకాశం ఉంటుందని సేంద్రియ వ్యవసాయ మెంటార్ డి.సామ్రాజ్యం పేర్కొన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించే స్టాల్ ను ఆమె పరిశీలించి కూరగాయలను విక్రయించారు. ఈ సందర్భంగా సామ్రాజ్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేంద్రియ వ్యవసాయం ద్వారా పంటలు పండించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు ఇంటి ఆవరణలో సేంద్రియ ఉత్పత్తులతో కూరగాయలు ఆకుకూరలను పండిస్తే ఆ కుటుంబానికి ఆరోగ్య నిచ్చేవారు అవుతారని ప్రతి గృహిణి వీలైనంతవరకు ఇంటి ఆవరణలో సేంద్రీయ ఉత్పత్తుల ద్వారా కూరగాయల పంటలు పండించాలని పిలుపునిచ్చారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలలో సేంద్రియ పద్ధతుల ద్వారా పంటలు పండించాలని తద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను ప్రతి సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద విక్రయిస్తున్నామని వాటిని కొనుగోలు చేసి ఆహారంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ట్రైనర్ శాంతకుమారి, యూనిట్ ఇంచార్జ్ నాగలక్ష్మి,పి అంకంపాలెం సర్పంచ్ బుద్ధ జగ్గారావు,ఐసిఆర్పి గంగరాజు,కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ శాఖ అధికారిగా ప్రియాంక బాధ్యతలు స్వీకారం



**బుట్టాయిగూడెం,మేజర్న్యూస్ :** మండల వ్యవసాయశాఖ అధికారిగా ఎం.ప్రియాంక సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆకివీడు మండలంలో వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన వ్యవసాయ శాఖ అధికారి ముత్యాలరావు బదిలీపై కామవరపుకోట వెళ్లారు.

# హామీలన్నీ అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం





– ఎమ్మెల్యే బడేటి చంటి,నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు

ఏలూరు,మేజర్ న్యూస్ : కార్యదక్షతతో పనిచేసేందుకు అవసరమైన శక్తిసామర్థ్యాలు,నిబద్ధత కలిగిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ ముందు కెళ్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. అలాగే తల్లికి వందన పథకంలో అర్హత ఉండీ ఇంకా లబ్దిపొందని తల్లలకు కూడా నగదు జమ అయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఏలూరు 48, 49 డివిజన్ పరిధిలోని 3,4 సచివాలయాలను బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడిన ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి, అమలు చేసిన తల్లికి వందనం పథకంలోని అర్హుల జాబితాలో ఉండీ నగదు జమకాని వారికి ఎదురైన సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. అలాగే పలువురు లబ్ధిదారులతో మాట్లాడి, వారిలో భరోసా నింపారు. తల్లికి వందనం పథకంలో అర్హుల జాబితాలో పేర్లు నమోదైనా నగదు జమకాని తల్లులు కొందరు ఉన్నారని, వారికి ఎదురైన సాంకేతిక సమస్యలను, ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సచివాలయాల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలుజారీచేశామన్నారు. త్వరలోనే అర్హులైన మిగిలిన తల్లుల ఖాతాల్లో కూడానగదుజమ అవుతుందని భరోసా ఇచ్చారు.1వ తరగతి, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు సంబంధించిన లబ్ది ఈ నెల 30వ తేదీన వారి తల్లుల ఖాతాల్లో జమ అవుతుందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,కో –ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, పలువురు నాయకులు,కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 19న రాష్ట్రస్థాయి సన్నద్ధత సామూహిక యోగా కార్యక్రమం

– బివి రాజు కళాశాలలో ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ నాగరాణి



**భీమవరం,మేజర్న్యూస్ :** యోగాంధ్ర కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రతీ జిల్లాకు ఒక థీమ్‌ను ప్రభుత్వం నిర్ణయించిందని, దీనిలో భాగంగా ఈ నెల 19వ తేదీన భీమవరం విష్ణు కాలేజీ ప్రాంగణం నందు సుమారు 5వేల మంది అథ్లెటిక్స్, స్పోర్ట్స్ పర్సన్స్, యువత యోగా ప్రదర్శన నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు నెల 19వ తేదీన భీమవరం విష్ణు కాలేజీ ప్రాంగణంలో రాష్ట్రస్థాయి సన్నద్ధత సామూహిక యోగా కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం భీమవరం విష్ణు కాలేజీ ప్రాంగణంలోని నాలుగు ప్రాంతాలను పరిశీలించి, వాటిలో చేయవలసిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా గత నెల 21 నుంచి ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందేనన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా మంత్రులు,ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు అవుతారన్నారు. ఏర్పాట్లు పరిశీలన సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి,జిల్లా టూరిజం అధికారి ఏవి అప్పారావు,జిల్లారవాణాఅధికారి ఉమా మహేశ్వరరావు, తహసిల్దార్ బాబు రాంబాబు,సహాయం మున్సిపల్ కమిషనర్ ఏ.రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్ త్రినాధ రావు, టౌన్ సర్వేయర్ ఎస్.రమాబాయి,డిఎస్ డబ్ల్యూఓ,విష్ణు కాలేజ్ ప్రిన్సిపాల్ ఐ.ఆర్.కే రాజు, ఉమెన్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటరామరాజు, కోఆర్డినేటర్ ఎం.రమేష్ కుమార్, ఎస్ఆర్కఆర్ ఇంజనీరింగ్ కళాశాల లైజనింగ్ మేనేజర్ జివిఎల్వి కృష్ణంరాజు, కన్స్ట్రక్షన్ ఇంజనీర్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## హేలాపురి లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు హేలాపురి లయన్స్ క్లబ్ 2025–26 సంవత్సరానికి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం హేలాపురి లయన్స్ కల్యాణ మండపంలో వైభవంగా జరిగింది. క్లబ్ అధ్యక్షులు పి.వి.రమణ అధ్యక్షతన జరిగిన ఉత్సవంలో ముఖ్యఅతిధిగా లయన్స్ జిల్లా 316బి పూర్వపు గవర్నర్, అంతర్జాతీయ గుడ్ విల్ ఆఫ్ అంబాసిడర్ అవార్డు గ్రహీత కాకినాడకు చెందిన లయన్ బాదం బాలకృష్ణ విచ్చేసి నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హేలాపురి లయన్స్ క్లబ్ గత 48 సంవత్సరాలుగా వివిధ రంగాలలో, పేదవారికి అవసరమైన అనేక రూపాలలో సేవలు అందించటం అభినందనీయమన్నారు.నూతన టీంకు అభినందనలు తెలియజేస్తూ నూతన కమిటీ అధ్యక్షులుగా లయన్ బొల్లా వీర వెంకట సత్య నారాయణ,సెక్రటరీగా దుష్యంత్ చౌదరి,కోశాధికారిగా కూరపాటి సత్యనారాయణతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ప్రమాణ స్వీకార సభవేదికపై లయన్స్ జిల్లా నాయకులు మొదటి ఉప గవర్నర్ డా.డి.సుబ్బారావు,జిల్లా జి.ఎం.టి.కోఆర్డినేటర్ లేళ్ల వెంకటేశ్వర రావు, గాట్ కోఆర్డినేటర్ పుట్టా విజయశ్రీ, జి.ఎల్.టి.కోఆర్డినేటర్ వి సత్య స్వరూప్,జిల్లా డిప్యూటీ సెక్రటరీ కుర్మా శ్రీనివాస్,ఉప కోశాధికారి నాట్యాచార్య దువ్వి హేమసుందర్, రీజియన్ చైర్మన్ ఏం.కృష్ణమోహన్ జోన్ చైర్మన్స్ డా.డి.సరస్వతి, కె.బి.రావు,క్లబ్ కోశాధికారి డి.రమాదేవి ఆసీనులయ్యారు. లయన్స్ జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు,పూర్వపు జిల్లా గవర్నర్లు వేమా కోటేశ్వరరావు,వి.మురళి మోహనరావు,కె.వి.కిషోర్ కుమార్ తదితరులు వారి ఆశీసులు అందించారు.

సభకు ముందుగా అభినయ నృత్యభారతి విద్యార్థులు డి.హేమసుందర్ ఆధ్వర్యంలో చక్కని నృత్య ప్రదర్శన చేసారు. లయన్స్ జిల్లా నాయకులు వై. సత్యనారాయణ స్వాగతం పలికి సమన్వయం చేశారు.2024–25 సంవత్సరానికి సంబంధించిన వివిధ సేవా కార్యక్రమాల నివేదికను సమర్పించారు.

